

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



వైసీపీ డంప్‌లు బయటపడ్డా చర్యలేవీ?
- అచ్చెన్నాయుడు

6

ఆ కంటెయినర్‌లో ఏముంది..
- లోకేష్

6



# నగరి ప్రభంజనం విజయ సంకేతం

- జనాగ్రహ జ్వాలల్లో వైసీపీ భస్మమే
- మే 13 జగన్‌రెడ్డి అహంకారం అణిగిపోయే రోజు
- చేనేతలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- అన్న క్యాంటీన్లు కూల్చినోడు పేదల నాయకుడా?
- దళితులకు 27 పథకాలు రద్దు చేసినోడు పెత్తందారు కాదా?
- చెల్లి పుట్టుక గురించి ప్రశ్నించి తల్లిని అవమానించిన వ్యక్తి ముఖ్యమంత్రిగా అర్హుడేనా?
- కూటమి అభ్యర్థుల్ని గెలిపించండి, వారితో పని చేయించే బాధ్యత నేను తీసుకుంటా
- నగరి నియోజకవర్గ ప్రజాగళం సభలో చంద్రబాబు

2

71

## కౌంట్‌డౌన్ కామెంట్రీ



అట్టహాసమెక్కువ.. ఉత్సాహం తక్కువ అన్నట్టే సాగింది -జగన్ మొదలెట్టిన 'మేమంతా సిద్ధం'! వైసీపీ ఎన్నికల సభలో సుదీర్ఘంగా సాగిన జగన్ ప్రసంగమంతా 'నొక్కండి', 'చెప్పండి' అని అడుక్కోవడంతోనే నిండిపోయింది. అంతా చేసేశాను, చేయాల్సిందేమీ లేదన్నట్టు పాత ప్రసంగాన్నే వల్లెవేశారు జగన్.

జలగ'గారి ప్రసంగాల
పదే.. అదే అబద్ధాలు!
నెత్తి నోరు బాదుకున్న
మారరుగా వైకాపాలు!!

చెప్పిందే చెప్పుకుంటు
చెప్పలేంది దాచుకుంటు!
నొక్కిందే నొక్కమంటు
'బటను' పాటె పాడుతుందు!!

ఐదేళ్లుగ ఏలినారు
నవ్యాంధ్రను నిగ్గదెట్టి!
ఐదు కోట్ల జనాభాను
సంపినారు పుటంబెట్టి!!

హన్నన్నా!.. జలగన్నా..
అది నీకే తగునన్నా!
విసిగిపోయె నవ్యాంధ్రులు
ఓటు పోటు తప్పదన్న!!

క్షేత్రస్థాయి ఐక్యతపై
## కూటమి దృష్టి

- ప్రజల ఆశలు, ఆకాంక్షలే దిక్సూచి
- విస్తృతంగా చర్చించిన ఎన్డీఏ నేతలు
- రెండు గంటలపాటు కీలక భేటీ

- వివరాలు 7 పేజీలో..

## అండగా ఉంటాం.. కన్నీరు తుడుస్తాం

- కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ
- రూ. 3 లక్షల చొప్పున ఆర్థికసాయం పత్రాలు అందజేత

6



## సీమద్రోహి జగన్

ఓడించాలని పలమనేరు ప్రజాగళం సభలో చంద్రబాబు పిలుపు

- రాయలసీమను రాళ్లసీమ చేశారు

- వివరాలు 3 పేజీలో..

## జనాన్ని నమ్మించి గొంతు కోసిన జగన్

- ఐదేళ్ల నరకానికి ముగింపు పలికేందుకు ఎన్డీఏ సిద్ధం
- మైనారిటీలకు ఎవరేం చేశారో చర్చించేందుకు జగన్ రెడ్డి సిద్ధమా?
- మదనపల్లె 'ప్రజాగళం' సభలో చంద్రబాబు

- వివరాలు 4 పేజీలో..

రేణిగుంట గోదాముల నిగ్గు తేల్చండి
సీఈఓకు టీడీపీ నేత వర్ల ఫిర్యాదు

8

జగన్ ప్యాలెస్ నుండి డబ్బు మూటలతో బయలుదేరిన కంటెయినర్: పట్టాభి

7

నేడు ఉమ్మడి అనంతపూర్‌లో చంద్రబాబు పర్యటన

7

వైసీపీ డంప్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- సీఈఓకి కనకమేడల లేఖ

7

బీజేపీ అసెంబ్లీ అభ్యర్థుల జాబితా విడుదల

9

ఐపీఎల్ చరిత్రలో హైదరాబాద్ 277 పరుగుల రికార్డ్ స్కోర్

16

చైతన్యరథం

# నగరి ప్రభంజనం విజయ సంకేతం

- జనాగ్రహ జ్వాలల్లో వైసీపీ భస్మమే
- మే 13 జగన్ రెడ్డి అహంకారం అణిగిపోయే రోజు
- చేనేతలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- అన్న క్యాంటీన్లు కూల్చినోడు పేదల నాయకుడా?
- దళితులకు 27 పథకాలు రద్దు చేసినోడు పెత్తందారు కాదా?
- చెల్లి పుట్టుక గురించి ప్రశ్నించి తల్లిని అవమానించిన వ్యక్తి ముఖ్యమంత్రిగా అర్హుడేనా?
- కూటమి అభ్యర్థుల్ని గెలిపించండి వారితో పని చేయించే బాధ్యత నేను తీసుకుంటా
- నగరిలో ఇండస్ట్రియల్ టౌన్ షిప్ ఏర్పాటుతో ఉద్యోగాలు కల్పిస్తా
- నగరి నియోజకవర్గ ప్రజాగళం సభలో చంద్రబాబు



నగరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి ఐదేళ్ల అరాచక పాలనపై ప్రజల్లో కూడుగట్టుకున్న ఆవేదన అగ్నిగా మారి, ఆ జ్వాలల్లో వైసీపీ భస్మం కాబోతోందని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. జగన్‌రెడ్డి మేము సిద్ధం అంటున్నాడు.. కానీ,ప్రజాగళం ముందు కుప్పిగంతులు పనికిరావని గుర్తుంచుకోవాలన్నారు. యువత చూపిస్తున్న ఉత్సాహం ఉధృతమై, తుపానులా మారి వారి జీవితాలను నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డిని, వైసీపీ ప్రభుత్వాన్ని ఊడ్చిపెట్టేయాలని ఉద్ఘాటించారు. చిత్తూరు జిల్లా నగరిలో బుధవారం జరిగిన ప్రజాగళం సభలో చంద్రబాబు మాట్లాడుతూ జగన్‌రెడ్డి అనే అహంకారి, సైకో ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అతలా కుతలం చేశాడని ధ్వజమెత్తారు. నేను సైతం అని తెలుగింటి ఆడబిడ్డలంతా జగన్‌రెడ్డి అరాచకాన్ని అంతమొందించి,రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు బయటికొచ్చి నందుకు అభినందనలు. భవిష్యత్తుపై ఆశ,నమ్మకం ప్రజలందరినీ ఏకంచేసింది. ఈసైకో తిరిగి అధికారంలోకి వస్తే ప్రజలకు రక్షణ ఉంటుందా?నగరిలో ప్రజలఉత్సాహం చూస్తుంటే..రాష్ట్రానికి మంచిరోజులు రాబోతున్నాయని స్పష్టంగా కనిపిస్తోంది. సమయం లేదు మిత్రమా.. కేవలం 7 వారాలు మాత్రమే ఉంది. నా బాధ్యత నేను నిర్వర్తిస్తా. మీ బాధ్యతగా ఓటు వేసి అరాచక ప్రభుత్వాన్ని అంత మొందించేందుకు సిద్ధపడాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

### జవాబుతారీతనం లేని జగన్

ప్రజాస్వామ్యంలో నాయకులకు జవాబుదారీతనం ఉండాలి. కానీ, జగన్‌రెడ్డికి జవాబుదారీతనం లేకుండా పోయింది. వచ్చే మే 13వ తేదీ రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల తల రాతలుమార్చే రోజు. రైతన్నలకు భరోసా, యువత భవిష్యత్తుకు గ్యారెంటీ,చేనేతలకు ఆదరణకల్పించే రోజు త్వరలోనే రాబోతోంది. బడుగు బలహీనవర్గాలకు నమ్మకం, గౌరవం ఇచ్చేరోజు రాబోతోంది.పన్నుల బాదుడు, ధరల మోత, ఛార్జీల వాతలులేని రోజులు రాబోతున్నాయి. జే బ్రాండ్స్ మద్యం,గంజాయి, డ్రగ్స్, భూకబ్జాలు, హింసా రాజకీయాలు లేని రోజులు వస్తున్నాయి. ప్రజాగళం..ఇది ప్రజల గళం. మీరు నేను కలిసి చేసే పోరాటం. జగన్‌రెడ్డి సిద్ధం అంటున్నాడు.. దేనికి సిద్ధం? ఇంటికి పోవడానికా? నగరిసభ చూశాక జగన్‌రెడ్డికి మైండ్ బ్లాంక్ కావడం తథ్యమని చంద్రబాబు అన్నారు.

### డబ్బులిచ్చి ఫేక్ సర్వేలు

ముద్దులు పెట్టి, నెత్తిన చెయ్యి పెట్టి, ఒక్క ఛాన్స్ అన్నందుకు కరిగిపోయి ఓట్లు వేశారు. కానీ, అధికారంలోకి వచ్చిన రోజు నుండి బాదుడే బాదుడు. పిడిగిద్దులు, దోపిడీ తప్ప ఐదేళ్లుగా ఇంకేమైనా ఉందా? ఐదేళ్ల పాలన చూసి జగన్‌రెడ్డి అబద్దాల కోరు అని ప్రజలంతా గుర్తించారు. డబ్బులిచ్చి చేయించిన సర్వేలతో ప్రజల్ని తికమక చేస్తున్నాడు. పేటీఎం కుక్కలతో సోషల్ మీడియాలో నిస్సిగ్గుగా ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు సృష్టిస్తున్నాడని చంద్రబాబు మండిపడ్డారు.

### గెలుపు మనదే

ఇడుపులపాయలోని రాజశేఖర్‌రెడ్డి సమాధి దగ్గరకు ఆయన సోదరుడు వివేకాను బాత్రూంలో లేపేసిన అవినాశ్‌రెడ్డిని తీసుకెళ్లాడు. బాబాయిని బాత్రూంలో గొడ్డలివేటు వేసిన వారికి ఎంపీ సీటు ఇచ్చి ప్రజల్ని హేళన చేస్తున్నాడు. ప్రజలంతా ఆలోచించుకోవాలి. బాబాయిని గొడ్డలి వేటు వేసినోడికి ప్రజలు ఒక లెక్కా? జగన్‌రెడ్డి మోసాలకు, నమ్మక ద్రోహానికి ప్రజలు కరిగిపోతారేమో అనుకున్నా. కానీ, ఈ సభకు వచ్చిన జనాన్ని, వారి ఉత్సాహాన్ని చూస్తే అన్ని అనుమానాలు తీరిపోయాయి. గెలుపు మనదేనని ఫుల్ క్లారిటీ వచ్చేసిందని చంద్రబాబు అన్నారు.

### మీ భవిష్యత్‌కు నాది భరోసా

జగన్ పాలనలో రైతులకు సాగునీరు అందటం లేదు. గిట్టుబాటు ధరలు ఇవ్వటం లేదు. ఏ రైతూ సంతోషంగా లేడు. యువతకు ఏటా జాబ్ క్యాలెండర్ అని మోసం చేశాడు. 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని మాట తప్పాడు. మెగా డీఎస్సీ అని దగా చేశాడు. ఇంతగా మోసం చేసినందుకు యువత మొత్తం తిరుగుబాటు చేయాలి. జాబు కావాలంటే బాబు కావాలనే నినాదంతో యువత రోడ్డెక్కాలి. ఫస్ట్ టైం ఓటు వేసే ప్రతి ఒక్కరి భవిష్యత్తుకు నాది భరోసా. ఓటు వేయండి ప్రజాస్వామ్యాన్ని రక్షించండని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

### పారిపోతున్న పరిశ్రమలు

జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రానికి పరిశ్రమలురావు, ఉన్న పరిశ్రమలు పారిపోతున్నాయి.జే-ట్యాక్స్‌కు భయపడి కియా అనుబంధ పరిశ్రమలు, అమరరాజా బ్యాటరీస్, లులూ,ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ లాంటి ఎన్నో సంస్థలు రాష్ట్రం నుండి పారిపోయాయి. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రక్షణ లేదు. గౌరవం లేదు. బడుగు బలహీనవర్గాల సమస్యలు పట్టించుకునేవారే లేరు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లింది. అందరి జీవితాలతో ఆడుకున్న జగన్‌ను జనం దోపిడీగా చూస్తున్నారని చంద్రబాబు అన్నారు.

### జగన్ పేదల మనిషా?

పేదల మనిషిని అంటూ జగన్ కొత్త రాగం అందుకున్నాడు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు రద్దు చేసిన వాడు పేదల మనిషా.. పెత్తందారుడా? తమిళ నాడులో ప్రభుత్వాలు మారుతున్నా అమ్మ క్యాంటీన్లు కొనసాగుతున్నాయి. కానీ,ఇక్కడ నేను పెట్టాననే కక్షతో రద్దు చేశాడు. కొన్ని కూల్చేశాడు. నగరి సాక్షిగా చెబుతున్నా.. అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు తెరుస్తా. ప్రతి పేదవాడి ఆకలి తీర్చే బాధ్యత తీసుకుంటా. పేద విద్యార్థులకు విదేశాల్లో చదువుకునే అవకాశం ఉండాలని నేను విదేశీ విద్య పథకం తెస్తే.. జగన్‌రెడ్డి రద్దు చేశాడు. ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా ఐదేళ్లలో 12లక్షల ఇల్లు కట్టించా. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక టిడ్కో ఇళ్లు పేదలకు ఇవ్వకుండా రద్దు చేశాడు. నాడు ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షలు ఇస్తే.. నేడుకేంద్రం ఇచ్చే సొమ్ము తప్ప రాష్ట్రం తరఫున రూపాయి కూడా ఇవ్వడం లేదని చంద్రబాబు తప్పు బట్టారు. దళిత, గిరిజనులకు చెందిన 27పథకాలు రద్దుచేశాడు. దళితుల్ని చంపి డోర్ డెలివరీ చేస్తున్న వారితో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్న వాడు పేదల మనిషా.. పెత్తందారుడా? పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించడమే లక్ష్యంగా తెచ్చిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దుచేసి, సుప్రీంకోర్టు వరకు వెళ్లిన పెత్తందారుడు జగన్‌రెడ్డి. నా హయాంలో పిల్లలందరికీ ఫీజు నేరుగా కాలేజీలకు చెల్లించాను. కానీ ఫీజులు ఎగ్గొట్టిన పెత్తందారుడు జగన్‌రెడ్డి అని చంద్రబాబు దుయ్యబట్టారు.

### పేదల జీవితాల్లో వెలుగులు నింపుతా

నేను ఐదేళ్లలో ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. పెంచబోను అని ధైర్యంగా ప్రకటించాను.కానీ,జగన్‌రెడ్డి ఐదేళ్లలో 9సార్లు విద్యుత్‌ఛార్జీలు పెంచి పేదలనడ్డి విరగ్గొట్టాడు. మద్యాన్ని నిషేధిస్తానని చెప్పి ఓట్లు వేయించుకుని రూ.60బాటిల్ రూ.200కి అమ్ముకుంటూ తాడేపల్లి ఖజానా నింపుకుంటున్నాడు. కల్తీ మద్యంతో వేలాది మంది ప్రాణాలు తీశాడు. ఇలాంటి వ్యక్తిని ఉపేక్షిస్తామా? దేశం లోని ముఖ్యమం త్రులందరికీ ఎంత ఆస్తి ఉందో.. ఈ ఒక్కడికే అంత కంటే ఎక్కువ ఆస్తి ఉంది. ఐదేళ్లలో ప్రజల ఆదాయం పెరగ లేదు. అప్పులు పెరగలేదు. కానీ, జగన్‌రెడ్డి ఆదాయం మాత్రం కుప్పలు తెప్పలుగా పెరిగింది. పేదల్ని నిరుపేదల్ని చేసిన పెత్తందారుడు జగన్‌రెడ్డి. పేదల జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత నేను తీసుకుంటానని చంద్రబాబు స్పష్టం చేశారు.

### తాడేపల్లి ప్యాలెస్ బద్దలే

జగన్ రెడ్డీ.. సిద్ధంగా ఉండు. నిన్ను నీ ప్రభుత్వాన్ని, నీ అరాచకాన్ని మే 13న బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలంతా సిద్ధమైపోయారు. మే 13 తర్వాత నీ అహంకారం కూలిపోతుంది. పెత్తనం పడిపోతుంది. అక్రమాలకు ముగింపు పడుతుంది. తాడేపల్లి ప్యాలెస్ బద్దలవ్వబోతోంది. సిద్ధం అంటున్న నిన్ను ఓడించి, నీ సింహాసనాన్ని కూల్చేందుకు ప్రజలంతా సిద్ధమైపోయారని చంద్రబాబు అన్నారు.

### మహిళల్ని వేధించినవారు బాగుపడలేదు

రక్తం పంచుకుని పుట్టిన చెల్లెలి పుట్టుకను ప్రశ్నించారంటే.. తల్లిని అవమానించినట్లు కాదా? మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే ఇలాంటి దుర్మార్గుడిని ఏం చేయాలో ఆలోచించండి. చెల్లి పుట్టుక గురించి ప్రశ్నించి తల్లిని అవమానించిన వ్యక్తి ముఖ్యమంత్రిగా అర్హుడేనా? ఆడబిడ్డల్ని గౌరవించుకునే చోట దేవతలు కొలువై ఉంటారంటారు. కానీ, ఆడ బిడ్డల్ని అవమానించే చోట రాక్షసులు కొలువై ఉంటార నడానికి జగన్‌రెడ్డి రాక్షస మూక నిదర్శనం. మహిళల్ని వేధించిన వాడు ఎవడూ బాగుపడేది లేదు. జగన్‌రెడ్డి కూడా బాగుపడేది లేదని చంద్రబాబు అన్నారు.

### ఆంక్షలు లేని సంక్షేమం అందిస్తా

కరెంటు ఛార్జీలు పెంచబోను.నాణ్యమైన కరెంటు అందించి తీరుతా. ఎలాంటి ఆంక్షలులేని సంక్షేమం అందిస్తా. అన్న క్యాంటీన్లన్నీ తెరుస్తా. అవసరమైన ప్రతి చోటా కొత్త క్యాంటీన్లు ఏర్పాటుచేస్తాను. ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టే బాధ్యత తీసుకుంటా.ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు దేవస్థానాల్లో అన్నదానం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దాన్ని నేను మరింత పటిష్టంచేశాను. కానీ, వాటిని కూడా జగన్‌రెడ్డి నాశనం చేశాడు. వాటి నిర్వహణను గాలికొదిలేశాడు. కల్తీ మద్యాన్ని నిషేధిస్తా. ధరలు, అమ్మకాలను నియంత్రిస్తానని చంద్రబాబు చెప్పారు.

### చేనేత కార్మికులను ఆదుకుంటా

నగరి అంటేనే చేనేతలు గుర్తొస్తారు. గతంలో 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చాను. చేనేతల కోసం ప్రత్యేకంగా పాలసీలుతీసుకొస్తాను.పవర్ లూమ్‌కు 500యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తానని ఇదేవేదికగా చెప్పిన జగన్‌రెడ్డి అమలు చేశాడా? మాటిచ్చి మోసం చేయడమే కాకుండా.. 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచాడు. ఈ సభా వేదికగా చెబుతున్నా చేనేత కార్మికులకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చి తీరుతా. మాటపై నిలబడతా.. చేనేత కార్మికుల్ని ఆదుకుంటా. నగరికి నీళ్లందించేందుకు తలపెట్టిన వేణుగోపాల సాగర్ పనులు ఆగిపోయాయి. హంద్రీనీవా నిలిచిపోయింది. వాటిని పూర్తి చేసి తీరుతా. నగరిలో ప్రతి ఎకరాకు నీళ్లందించే బాధ్యత నేను తీసుకుంటాను. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు జనాభా దమాషా ప్రకారం నిధులిస్తా. జగన్ రద్దు చేసిన ప్రతి పథకాన్ని పునరుద్ధరించి ఆయా వర్గాల స్వయం ఉపాధికి తోడ్పాటు అందిస్తాను. నగరి, పుత్తూరులో సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు నీరురాక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని పూర్తి చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

### జబర్దస్త్ ఎమ్మెల్యే చేసిందేమీ లేదు

నగరిలో జబర్దస్త్ ఎమ్మెల్యే ఉంది. ఆమె నియోజకవర్గానికి చేసిందేమీ లేదు. భువనేశ్వరి అనే అమ్మాయికి మున్సిపల్ ఉద్యోగంఇస్తానని రూ.40లక్షలు వసూల్‌చేసి మోసం చేసింది. ఆడబిడ్డకు అండగా ఉండాల్సింది పోయిలంచాలు బొక్కేయడానికి సిగ్గుపడాలి. వడమాల పేటను పారిశ్రామికంగా అభివృద్ధిచేసి, ఎలక్ట్రానిక్స్ క్లస్టర్ ఏర్పాటు చేయడం కోసం 150 ఎకరాలిస్తే, తిరుపతి ఎమ్మెల్యేతో కలిసి దోచేశారు. నింద్ర, నేతం షుగర్ ఫ్యాక్టరీల బకాయిలు చెల్లిస్తాననిచెప్పి జగన్‌రెడ్డి మోసం చేశాడు. కానీ,వాటిని తెరిచే బాధ్యత తీసుకుంటా. విజయపురం మండలంలో ఏపీఐఐసీ కోసం 1500ఎకరాల భూమిచ్చా. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు. ఒక్క ఉద్యోగం కల్పించలేదు. చెన్నైకి 60కి.మీల దూరంలో ఈ ఇండస్ట్రియల్‌పార్క్ ఉంది.అందుకే ఇక్కడ భారీ టెక్స్‌టైల్స్ పార్క్ పెట్టాలేది నా ఆకాంక్ష. దాన్ని అమలుచేసి నగరిని ఇండస్ట్రియల్ టౌన్ షిప్‌గా చేసి, యువతకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## నేరస్థుల్ని మట్టి కరిపిస్తా

ఎన్నికల కోడ్ వచ్చింది. ఎవరూ ఎవరికి భయపడాల్సిన అవసరంలేదు. చట్టవిరుద్ధంగా పనిచేసే అధికారులపై ఎన్నికల కమిషన్ ద్వారా చర్యలు తీసుకుందాం. నగరిలో ప్రజల ఉత్సాహం నాలో మరింత జోష్ నింపింది. జగన్‌రెడ్డిలా.. నా దగ్గర దోచుకున్న వేల కోట్ల డబ్బు లేదు. ప్రైవేటు సైన్యం లేదు. అరాచకం లేదు. నేరాలు చేసే మనస్తత్వం లేదు. కానీ, నేరస్తుల్ని మట్టి కరిపించే ధైర్యం నాలో ఉంది. ప్రజల కోసం నేను నిరంతరం పోరాడాను. కొంతమంది నాపైనే 24 క్లైమోర్ బాంబులు పేల్చారు. సాక్షాత్తు ఏడు కొండలస్వామి నాకు అండగా నిలిచి నన్ను కాపాడాడు. మేము సభలు పెడుతుంటే కరెంటు కట్ చేస్తున్నారు. మైకులు కట్ చేస్తున్నారు. ప్రధాని సభల్లో కూడా మైక్‌కట్ చేసి, మాకు మైకు పెట్టుకోవడం చేత కాదు అంటున్నారు. మైక్ పెట్టుకోవడం కాదు.. తేడాగా వ్యవహరిస్తే తోకలుకత్తిరిస్తా. ప్రజల్ని ఇబ్బంది పెట్టాలని, నష్టం చేకూర్చాలని ప్రయత్నిస్తే ఖబడ్దార్. టీడీపీ గెలుపు అన్‌స్టాపబుల్. చిత్తూరు ఎంపీగా దగ్గుమళ్ల దుర్గాప్రసాద్, నగరి ఎమ్మెల్యేగా గాలి భానుప్రకాశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి. ఎన్నో సర్వేలు చేసిగానీ, అభ్యర్థుల్ని ఎంపిక చేయలేదు. ప్రజలు మెచ్చిన వ్యక్తికి సీటు ఇచ్చా. అలాంటి వారిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మీదే. ముద్దు కృష్ణమ నాయుడిని మరిచేలా ప్రజా సేవచేసేలా వెనకుండి ప్రోత్సహిస్తా. గెలిపించే బాధ్యత మీరు తీసుకోండి. వారి తో పనిచేయించి, అభివృద్ధి సంక్షేమం ప్రతి గడపకూ చేరే బాధ్యత నేను తీసుకుంటా. ప్రజాసేవ చేసే వారికి, ప్రజలు మెచ్చిన వారిని చట్ట సభలకు పంపించినపుడే అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతాయి. రాష్ట్రంలో ఎన్నికలు ఏకపక్షం కాబోతున్నాయని ఇక్కడకు వచ్చిన జన సందోహమే సూచిస్తోంది. కానీ, ప్రజలు ఏమారొద్దు. అటువైపు రాక్షస మూక ఉంది. మనం ఎదురొడ్డి తిరగబడినపుడే ప్రజాస్వామ్యం పరిమళిస్తుంది. అభివృద్ధి సాకారమవుతుందని చంద్రబాబు అన్నారు.

చైతన్యరథం

# జనాన్ని నమ్మించి గొంతు కోసిన జగన్

- మాతో కలిసి అడుగు వేయండి.. రాష్ట్ర భవిష్యత్‌ను తీర్చిదిద్దుకుందాం
- ఐదేళ్ల నరకానికి ముగింపు పలికేందుకు ఎన్డీఏ సిద్ధం
- తొలిరోజు మూడు సభలు సూపర్ హిట్, రాబోయే రోజుల్లో ఎన్డీఏ అన్‌స్టాపబుల్
- రూ.200 వచ్చే కరెంటు బిల్లు రూ.800 ఎందుకైందో ఆలోచించి ఓటేయండి
- టీడీపీ హయాంలోనే ముస్లింలకు భద్రత
- మైనారిటీలకు ఎవరేం చేశారో చర్చించేందుకు జగన్‌రెడ్డి సిద్ధమా?
- మద్య నిషేధమని ఓట్లేయించుకుని మద్యంపై అప్పులు తెచ్చిన మోసగాడు జగన్
- మదనపల్లె 'ప్రజాగళం' సభలో చంద్రబాబు



మదనపల్లి (చైతన్యరథం): మాతో కలిసి అడుగేయండి.. రాష్ట్ర భవిష్యత్‌ను బంగారుమయంగా మార్చి చూపిద్దామని ప్రజలకు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపు ఇచ్చారు. ఎక్కడికి వెళ్ళినా తెలుగుదేశం జెండా తీసుకువచ్చి తమ్ముళ్ళు, చెల్లెమ్మలు హోరెత్తిస్తున్నారన్నారు. రాష్ట్రం దశ, దిశా మార్చేందుకు, ప్రజలను చైతన్యవంతం చేసేందుకే ఈ ప్రజాగళం సభలు అన్నారు. తొలి రోజు నా మూడు సమావేశాలు సూపర్ హిట్. రాబోయే రోజుల్లో ఎన్డీఏ విజయం అన్‌స్టాపబుల్ అన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లిలో బుధవారం జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడుతూ మదనపల్లికి చాలా సార్లు వచ్చాను కానీ ఇంత పెద్ద స్పందన తాను ఎన్నడూ చూడలేదన్నారు. ఈ ప్రభుత్వంపై మీకున్న కోపం కసిగా మరుతోంది. ఎప్పుడు ఎన్నికల వచ్చినా చిత్తుచిత్తుగా జగన్‌రెడ్డిని ఓడించడానికి మీరుసిద్ధంగా ఉన్నారని మీ ఉత్సాహం చూసాక నాకు అర్థమైంది. ఎక్కడికెళ్ళినా సాగు నీటి కోసం రైతులు, ఉద్యోగాల కోసం యువత ఆవేదన చెందుతూ కనిపిస్తున్నారు. నమ్మించి గొంతు కోసే ప్రభుత్వం ఏదో.. మీ భవిష్యత్తు కోసం పనిచేసే ప్రభుత్వం ఏదో ఆలోచించుకోండి. మాతో కలిసి అడుగు వేయండి. రాష్ట్రాన్ని మార్చుదాం. ఇది రాష్ట్రానికి కీలక సమయం. ఐదు సంవత్సరాల నరకానికి, సంక్షోభానికి, సమస్యలకు ముగింపు పలికే సమయం ఇది. ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయ నిర్ణేతలు ప్రజలేనని చంద్రబాబు అన్నారు.

### ఆలోచించి ఓటెయ్యాలి

ఈ ఐదేళ్ళలో ఇక్కడున్న ఏ ఒక్కరైనా బాగుపడ్డారా? మీ జీవితాలు మెరుగుపడ్డాయా?ముస్లీం సోదరుల జీవితాలు మెరుగుపడలేదు. ఇంకా 47రోజులే. 7 వారాలే. ప్రతి రోజు ఈ ప్రభుత్వానికి కౌంట్ డౌన్. మే 13న ఓట్ వేయడానికి వెళ్ళినప్పుడు ప్రతిఒక్కరు మనఃసాక్షిగా ఆలోచించుకోవాలి. బటన్ నొక్కానని ముఖ్యమంత్రి ఆర్భాటంగా చెప్పుకుంటున్నాడు. ఉత్తుతి బటన్ నొక్కుతున్నాడు.ఈ 47రోజులు మీ కుటుంబం గురించి ఆలోచించండి. ఈ ఎన్నికలు మీ భవిష్యత్తును మార్చబోతున్నాయి. మంచి రోజులు కావాలా? మరలా రావణాసురుడి పాలన కావాలో ఆలోచించుకునే సమయం ఆసన్నమైందని చంద్రబాబు అన్నారు.

### జగన్ ఒక జలగ

ఒకప్పుడు రూ.200 వచ్చే కరెంటు బిల్లు నేడు రూ.800 వస్తోంది. రూ.100ఇచ్చి నెలకు ఒక్క కరెంట్ ఛార్జీల నుంచే రూ.వెయ్యి లాగేసే జలగ కావాలా? మన కాళ్లపై మనం నిలబడేలా చేసే మంచి ప్రభుత్వం కావాలా? పోలింగ్ రోజు బూత్‌కు వెళ్ళే ముందు ఆలోచించండి.

ఈ ఐదు సంవత్సరాల్లో ఒక్క కరెంటు ఛార్జీ లు వల్లనే ఎంత నష్టపోయారో ఒక్కసారి గుర్తు చేసు కొని ఓటు వేయండి. పెరిగిన ఆర్టీసీ రేట్లు, చెత్తపన్ను, ఇంటిపన్ను, పెట్రోల్, డీజిల్ ధరలను గుర్తుచేసుకోండి. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో ఉన్న పెట్రోల్, డీజిల్ రేట్లు గుర్తు చేసుకోండి. నిత్యావసర ధరలు, బియ్యం, పప్పులు,వంట నూనె ధరలు ఎందుకు ఇంతలా పెరిగాయో ఆలోచించండి. పొరుగు రాష్ట్రాల్లో లేని విధంగా ఏపీలోనే ఎందుకు ధరలు పెరిగాయో ఆలోచించాలని చంద్రబాబు అన్నారు.

### దుర్మార్గుడిని ఓడిద్దాం

తెలుగుదేశం, మిత్రపక్షాలు పనిచేసేది కేవలం మీ పిల్లల భవిష్యత్తు కోసమే. జగన్‌రెడ్డి మీకు చేసిన ద్రోహానికి మీరు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలి. జగన్‌రెడ్డి దిమ్మ తిరిగిపోవాలి. రోజంతా కష్టపడి సాయంత్రం ఒక క్వార్టర్ వేస్తే శారీరక బాధలు తొలుగుతాయని అనుకునే మందుబాబుల బలహీనతను జగన్‌రెడ్డి అవకాశంగా తీసుకున్నాడు. రూ.60ఉన్న క్వార్టర్‌ను రూ.200 చేసి బాదుడే బాదుడు బాదుతున్నాడు. మద్యం షాపులో డిజిటల్, ఆన్‌లైన్ పేమెంట్లు ఏవీ పని చేయవు. కేవలం నగదు చెల్లింపులే. ఈ చిదంబర రహస్యం ప్రజలకు అర్థమవుతోంది. పేదవాడి రక్తం తాగే జలగ ఈ జగన్‌రెడ్డి. మరలా ఎన్నికల్లో క్వార్టర్ తాగిస్తాడు. అవసరమైతే హాఫ్ తాగించి మిమ్మల్ని మత్తులో పెట్టి ఓటు వేయకుండా చేస్తాడు. ఓటుతో బుద్ధి చెప్పేందుకు ముందుకు రండి. తెలుగుదేశం అధికారంలోకి వస్తే నాణ్యమైన మద్యమే ఉంటుంది. కల్తీ మద్యం ఉండదు. జగన్‌రెడ్డి లా కల్లబొల్లి మాటలు నేనుచెప్పను.మద్యం నిషేధం అని చెప్పి దాని మీద ఇష్టానుసారంగా దోచుకొని, మద్యాన్ని తాకట్టుపెట్టి అప్పులుతెచ్చిన విశ్వసనీయత లేని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. మీ రక్తం తాగిన జలగని, ఆడబిడ్డల తాళిబొట్టును తెంచిన దుర్మార్గుడిని ఓడించేం దుకు కంకణం కట్టుకోవాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

### ఉద్యోగుల గౌరవం పెంచుదాం

మదనపల్లిలో ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువగా ఉన్నారు. వారి బాధ, ఆవేదన నాకు అర్థమైంది. 47 రోజులు చట్ట ప్రకారం పని చేయండి, నిబంధనలను అమలు చేయండి. ఐదేళ్ళు మిమ్మల్ని బానిసలుగా చూసిన వారి అంతు తెల్చే రోజు మీకు వచ్చింది. జీతాలు అడిగితే కేసులు పెట్టారు. ఉద్యోగులు సేవ్ చేసుకున్న డబ్బుల నుంచి పీఎఫ్ కూడా ఇవ్వలేదు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉంది. మరలా ఉద్యోగుల గౌరవాన్ని పెంచి, గౌరవంగా వేతనమిస్తాం. పీఆర్సీ ఉంటుందని ఉద్యోగులకు తెలుపుతున్నా. మీరు చేయాల్సిందల్లా జగన్ రెడ్డికి దిమ్మ తిరిగేలా రేపు బటన్ నొక్కాలని చంద్రబాబు కోరారు.

### పనికిమాలిన సీఎం

జే బ్రాండ్ నాసిరకం మద్యం వల్ల, ఖర్చు ఎక్కువ కావడంతో జనం గంజాయికి అలవాటుపడ్డారు.రాష్ట్రంలో గంజాయి వాణిజ్య పంటగా తయారైంది. ఇది చాలదన్నట్లు డ్రగ్స్‌ను దిగుమతి చేసుకుంటున్నారు. మొత్తం రాష్ట్రంలోని యువత జీవితాలను నాశనం చేయగలిగేంత పెద్ద ఎత్తున డ్రగ్స్‌ను మొన్న విశాఖలో 25 వేల కిలోల సరుకు పట్టుకున్నారు. మీ పిల్లల భవిష్యత్తు మీ చేతిల్లోనే ఉంది.ఈఐదు సంవత్సరాల్లో ఒక్కసారి కూడా గంజాయిపై సీఎం సమీక్ష జరపలేదు. అందుకే తల్లి దండ్రులు మీ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించండి. నా పదవి కోసం నేను తాపత్రయపడటం లేదు. రాష్ట్ర భవిష్యత్తు గురించి నేను ఆలోచిస్తున్నాను. ఒక వర్గం కాదు, ఒక వ్యక్తి కాదు. అందరి జీవితాలు, అవకాశాలు నాశనం చేశాడు. ఇప్పుడు జాతినే నాశనం చేయాలని చూస్తున్నాడు. ఇంత పనికి మాలిన ముఖ్యమంత్రిని నా జీవితంలో నేనెప్పుడు చూడలేదు. ఇక్కడి అభ్యర్థి సోదరుడు కిరణ్‌కుమార్‌రెడ్డి కూడా ముఖ్యమంత్రిగా పనిచేశారు. కానీ ఇంత దుర్మార్గ పాలన మేము చూడలేదు. ఎన్నికలంటే రాజకీయ పార్టీలు ప్రజల వద్దకు వచ్చి ఓట్లు అడుగుతారు. కానీ ఈ సారి ఎప్పుడు ఎన్నికలు వస్తాయా? మాకు ఎప్పుడువిముక్తి వస్తుందా? జలగలాంటి జగన్ పార్టీని ఓడించి ఎప్పుడు భూస్థాపితం చేద్దామని ప్రజలు ఎదురు చూస్తున్నారని చంద్రబాబు అన్నారు.

### టీడీపీ హయాంలోనే ముస్లింలకు భద్రత

మైనారిటీ సోదరులకు చెప్తున్నా... 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా.. జగన్ 10 ఏళ్లుగా ఉన్నాడు. టీడీపీ హయాంలో ఏనాడైనా ముస్లింలకు అన్యాయం జరిగిందా? ఐదేళ్లుగా కేంద్రంలో అన్ని బిల్లులకు బీజేపీకి మద్దతు తెలిపిన జగన్ ఇప్పుడు పొత్తు పెట్టుకున్నానంటూ నన్ను విమర్శిస్తున్నాడు. ముస్లింలకు ఇచ్చిన హామీలేవీ జగన్ నెరవేర్చలేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసం మేము కలిస్తే మమ్మల్ని ప్రశ్నిస్తున్నాడు. ఎన్డీఏలో ఉన్నప్పుడు కూడా టీడీపీ హయాంలో గతంలో ముస్లింలకు ఎలాంటి అన్యాయం జరగలేదు. జరగకుండా టీడీపీ చూసుకుంది. మైనారిటీల కోసం జగన్ ఏ పథకమూ అమలు చేయలేదు. మదనపల్లెలో మైనారిటీ సోదరులు ఎక్కువగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ఏం చేసిందో, వైసీపీ ఏం చేసిందో చర్చించడానికి నేను సిద్ధంగా ఉన్నా. జగన్‌రెడ్డి చర్చకు వస్తావా అని సవాల్ చేశారు. సమైఖ్య ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల్లో ఉర్దూను రెండో అధికారిక భాషగా ప్రకటించిన పార్టీ తెలుగుదేశంపార్టీ. హైదరాబాద్‌లో హజ్‌హౌస్ కట్టాం. మైనారిటీ సోదరుల కోసం దుకాణ్ అవుర్ మకాన్ కింద ఆర్థిక సాయం చేశాం. రూ.3 లక్షల ఆర్థిక సాయంలో రూ.లక్ష సబ్సిడీ ఇచ్చిన పార్టీ తెలుగుదేశంపార్టీ. మీ పిల్లల భవిష్యత్తు కోసం విదేశ విద్యా విధానం కింద దాదాపు రూ.160 కోట్లు ఖర్చు పెట్టి వారిని చదివించాం. రంజాన్ తోఫా ఇచ్చాం. దుల్హాన్ పథకం కింద రూ.163 కోట్లు ఖర్చు పెట్టి 33వేల పేద ఆడబిడ్డలకు పెళ్లి చేపించాం. హైదరాబాద్‌లో ఒకప్పుడు మత విద్వేషాలు ఉండేవి. వాటిని పూర్తిగా నివారించాం. సమైక్య ఏపీలో హైదరాబాద్‌లో ఉర్దూ యూనివర్సిటీ పెట్టాం, తర్వాత కర్నూలులో పెట్టాం. కడప, విజయవాడలో హజ్ హౌజ్ లు కట్టాం. కడపలో 90శాతం నిర్మాణం పూర్తిచేశాం. మిగిలిన 10 శాతంపనులను జగన్ ప్రభుత్వం పూర్తిచేయలేకపోయింది. ఇక్కడే నేను మొదలుపెట్టిన షాదీఖానాను కూడా జగన్ రెడ్డి పూర్తి చేయలేకపోయాడు. గత ఐదేళ్లుగా కేంద్రం తెచ్చిన బిల్లులన్నిటికీ వైసీపీ మద్దతు ఇచ్చింది. ఇక్కడున్న ఎంపీ కూడా సమర్థించి ఇప్పుడు నాటకాలు, దొంగాటలు ఆడుతున్నాడు. ఎన్డీఏలో టీడీపీ చేరటంపై ముస్లింలను రెచ్చగొడుతున్నారు. ఈ విషయాన్ని మైనారిటీలు అర్థం చేసుకోండి. మా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరికీ అన్యాయం జరగదు. మీ హక్కులు కాపాడే బాధ్యత నేను తీసుకుంటాను. ఎక్కడిక్కడ మైనారిటీలకు అన్యాయం చేసి కల్లబొల్లి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని విమర్శిస్తున్నారు. వక్ఫ్‌బోర్డ్ ఆస్తులు అన్యాక్రాంతమైపోతున్నాయి. కాపాడాలంటే ఎన్డీఏ ప్రభుత్వం వస్తే తప్ప సాధ్యం కాదు. ఎవరు ఎన్నిచెప్పినా నమ్మవద్దు.మీకు అండగా నేనుంటా.గతంలో నేను చేసినదానికంటే రెట్టింపు చేసే బాధ్యత నాది.షాజహాన్ భాషాను గెలిపించుకోండి.మీకు ఏం కావాలో నేను చేస్తాను.దుర్మార్గాలు, నేరాలు, దోపిడీలు చేసే వారిని శాశ్వతంగా నాశనంచేసే రోజుదగ్గర పడింది. మీకు భరోసా ఇస్తున్నా. సంపదను సృష్టించే పార్టీలు ఎన్డీఏ పార్టీలు. మిమ్మల్ని అన్ని విధాలా ఆదుకుంటాం. ఉద్యోగాలు,పెట్టుబడులు వస్తాయి. మదనపల్లెలో కూర్చొని వర్క్‌ఫ్రమ్ హోమ్ జాబ్ చేసుకునేలా చేస్తాం. మైనారిటీ డిక్లరేషన్ ఇస్తాం.మాల,మాదిగలకు అండగా ఉంటా ఏ,బి, సి,డి వర్గీకరణ తీసుకువచ్చి జిల్లాల వారీగా ఇవ్వడానికి చర్యలు తీసుకుంటాం. ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించడానికి ముందుకు వచ్చిన మాదిగ దండోరాకు చంద్రబాబు అభినందనలు తెలియజేశారు.

### ఇసుక, గనులే పెద్దిరెడ్డి ఆహారం

పాపాల పెద్దిరెడ్డి అన్నం తినడం మానేశాడు. ఉదయం అల్పాహారం ఇసుక, మధ్యాహ్న భోజనం మైన్స్, రాత్రి డిన్నర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు. కొడుకు ఎంపీ, పెద్దిరెడ్డి మంత్రి, తుంబళ్ళపల్లెలో సోదరుడు ఎమ్మెల్యే. అన్నమయ్య జిల్లాలో సమర్థులు ఉన్నారు. వారు బయటకి రావాలంటే బయటకి రానివ్వరు. అన్ని కాంట్రాక్టులు, ఇసుక అక్రమాలు అన్నీ పెద్దిరెడ్డి కుటుంబానికే. హంద్రీనీవా పూర్తిచేయకుండా గండికోట నుంచి ఇంకో కెనాల్‌కు రూ.6వేల కోట్లు మంజూరు చేయించుకున్నాడు. అవులపల్లి రిజర్వాయర్‌లో అనుమతులు లేకుండా రూ.600 కోట్లు కొట్టేశాడు. పుంగనూరులో పర్మిషన్ లేకుండా భూములు లాక్కోడానికి ప్రయత్నించగా ఎన్జీటీ ప్రభుత్వానికి రూ.100 కోట్లు జరిమానా వేసింది. వీళ్ల దౌర్జన్యాన్ని ఎండగడుతున్నానని అంగళ్లులో నా మీద కేసు పెట్టారు. లీటర్ పాలులో కూడా రూ.20 కొట్టేశాడు. గతంలో నేను తలుచుకుంటే వీళ్ళు బయట తిరిగేవారు కాదని చంద్రబాబు అన్నారు. భద్రాచలం తెలంగాణకు పోయిందని ఒంటిమిట్ట రామాలయాన్ని అభివృద్ధిచేశాను.అక్కడున్న సుబ్బారావు అనే చేనేత కుటుంబం వైసీపీనేతల భూకబ్జాల కారణంగా ఆత్మహత్య చేసుకుంది.ల్యాండ్ టైటిల్ యాక్ట్ పేరుతో అతని కున్న భూమిని వైసీపీ నేతలు రికార్డుల్లో పేరు మార్చి కబ్జాచేశారు.నంద్యాలలో అబ్దుల్ సలీం కుటుంబం వీళ్ల వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నారు. కాకినాడలో పూజారిపై వైకాపా నాయకుడు దాడిచేశాడు. ఎవరికీ రక్షణలేకుండా పోయిందని చంద్రబాబు అన్నారు.

### జిల్లా కేంద్రంగా మదనపల్లి

మదనపల్లెని జిల్లా హెడ్‌క్వార్టర్ చేసే బాధ్యత నాది. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పూర్తి చేస్తాం. హంద్రీ-నీవా పూర్తి చేస్తాం. దేవాలయాలను పరిరక్షిస్తాం. మదనపల్లెలో స్కూల్స్, కాలేజీలు తీసుకువస్తాం. యువతకు ఉద్యోగాలు ఇస్తాం. టౌన్‌లో భూగర్భ డ్రైనేజీని ఏర్పాటు చేస్తాం. వరద నీరు పోవడానికి హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణం చేస్తాం. రోడ్లు, కాలవలు పూర్తి చేస్తాం. ఆస్తులకు రక్షణ కల్పిస్తాం. వైసీపీ నాయకులు కొట్టేసిన విద్యుత్ కార్మికు భూములు తిరిగిస్తాం. కాపు, బలిజ కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేస్తాం. దుర్మార్గ, అహంకార, దోపిడి పాలనకు ఇక స్వస్తి పలకాలి. ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో బాగుపడిన ఏకైక వ్యక్తి జగన్ రెడ్డి. ప్రజలు గెలవాలి. రాష్ట్రం గెలవాలి. దాని కోసం అందరూ ముందుకు రావాలి. ప్రతి ఒక్కరు ఆలోచించి ఎన్డీఏ అభ్యర్థికి ఓటు వేయాలని చంద్రబాబు కోరారు.





# దుర్మార్గంపై దండెత్తండి!





ఎన్నికల సమరాంగణానికి ప్రజలను సన్నద్ధం చేస్తూ చంద్రబాబు ఇచ్చిన పిలుపు -దుర్మార్గంపై దండెత్తండి! రాష్ట్రాన్ని విధ్వంసానికి గురిచేసిన దుర్మార్గులను ఉపేక్షించవద్దంటూ చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయలసీమలోని పలమనేరు, నగరి, మదనపల్లె ప్రాంతాల్లో నిర్వహించిన 'ప్రజాగళం' పోటెత్తింది. రెట్టించిన ఉత్సాహంతో సభలకు హాజరైన సీమవాసులు -విధ్వంస పాలకుడిని తరిమికొట్టడానికి సిద్ధమంటూ చంద్రబాబు పిలుపుతో శృతికలిపారు. అంచనాలకు మించి సభలకు జనం పోటెత్తడంతో తొలిరోజు ప్రజాగళం -దిక్కులు పిక్కటిల్లేలా ప్రతిధ్వనించింది. ఒకేరోజు మూడు సభలు నిర్వహించినప్పటికీ -ఒకదాన్నిమించి మరోసభలో చంద్రబాబు ఉత్సాహం కనబర్చారు. యువతను మించిన వేగాన్ని, ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ.. అధికారపక్షం వైఫల్యాలను తూర్పారబట్టారు. సమయస్ఫూర్తిగా ఛలోక్తులు వదుల్తూనే.. జగన్‌పై సూటి విమర్శలతో ఎన్నికల సభలను ఆసాంతం రక్తికట్టించారు. 'యువత చూపిస్తున్న ఉత్సాహం ఉధృతమై, తుపానులా మారి ప్రజా జీవితాలను నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డిని, అతని ప్రభుత్వాన్ని ఊడ్చిపెట్టేయాలి' అని చంద్రబాబు ఇచ్చిన పిలుపుతో యువత సమరోత్సాహంతో ప్రతిస్పందించింది. 'సమయం లేదు మిత్రమా.. కేవలం 7 వారాలే ఉంది', 'మే 13.. రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల తలరాతలు మార్చే రోజు' అంటూ చంద్రబాబు వదిలిన పొలిటికల్ మాస్ డైలాగులకు జనం కేరింతలు కొడుతూ -తెదేపా అధినేతను మరింత ఉత్సాహపర్చారు. ఆరంభమే అదిరిపోవడంతో - ప్రజాగళం షెడ్యూల్ పూర్తయ్యేసరికి ఎన్డీయే కూటమి దూసుకుపోవడం ఖాయమన్నది పరిశీలకుల మాట.













# రేణిగుంట గోదాముల నిగ్గు తేల్చండి

- సీఈఓకు టీడీపీ నేత వర్ల ఫిర్యాదు
- మూడో గోదాములో నోట్ల కట్టలున్నాయని అనుమానం
- ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు
- తాయిలాలతో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వైసీపీ కుట్రలు
- దోచుకున్న వేలకోట్లు ఇప్పుడు బయటకు తీస్తున్నారు



అమరావతి, చైతన్యరథం: వైసీపీ నేతలు ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని, భారీ ఎత్తున తాయిలాలిచ్చి ఓట్లను కొనాలని చూస్తున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య మండిపడ్డారు. సహజ వనరులు, కల్తీ మద్యం నుంచి అక్రమంగా సంపాదించిన సొమ్మును ఎన్నికల్లో వాడుకోవాలని వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని వర్ల రామయ్య దుయ్యబట్టారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రేణిగుంట వద్ద గోడౌన్ల్లో దొరికిన మెటీరియల్‌ను సీజ్ చేయడంతో పాటు మిగిలిన మరో గోడౌన్‌కు కూడా తెరిచి, సమగ్ర విచారణ జరపాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి(సీఈఓ) ముఖేష్‌కుమార్ మీనాను కలిసి వర్ల రామయ్య, బీజేపీ రాష్ట్ర మైనారిటీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ, టీడీపీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరు అఖిల్ బుధవారం కోరారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ... మంగళవారం మధ్యాహ్నం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పాత ఎయిర్‌పోర్టు రోడ్డులోని మూడు గోడౌన్‌లకు భారీ ఎత్తున తాయిలాలు చేరాయి. ఒక గోదాములో ఖరీదైన వాచీలు, కుక్కర్లు, ఫ్యాన్లు ఉన్నాయని వివరించారు. దీనికి సంబంధించి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశాం. ఎమ్మార్వో, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్‌కు ఫిర్యాదుచేసినా పట్టించుకోలేదు. దీంతో సీఈఓతో ఫోన్‌లో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరగా మరో తాహసీల్దార్‌ను సంఘటనా స్థలానికి పంపించారు. మూసి ఉన్న మరో గోడౌన్‌ను తెరవగా, దానినిండా గడియారాల బాక్సులు, కుక్కర్లు, చీరలు, బొట్టు బిళ్లలు, మేకప్ కిట్స్, జాకెట్ పీసులు, హ్యాండ్ ఫ్యానులు నిండి ఉన్నాయి. మూడో గోడౌన్‌లో భారీగా రూ.500కట్టలతో నగదు నిల్వచేసి ఉంటారని మా అనుమానం. రేణిగుంటలో గోడౌన్‌లు ఏర్పాటుచేసి అక్కడ నుంచి రాష్ట్రమంతటా పంపిణీ చేయాలని వైసీపీ నాయకులు చూస్తున్నారు. మా నాయకుల్లో ఒకరికి వైసీపీ నాయకుడు చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఫోన్ చేసి.. ఇది చాలా పెద్ద వాళ్ళు ఉన్న వ్యవహారం, మీరు నోరు మూసుకొని వెళ్ళండని బెదిరించాడు. చెవిరెడ్డి మాట్లాడిన ఆడియోను కూడా ఫిర్యాదుతో జత చేశాం. మూడో గోడౌన్‌ను తెరవాలని ఈసీని కోరాం. తప్పకుండా మూడో గోడౌన్‌ను తెరిపిస్తామని, ఓటర్లను ప్రలోభాలు పెట్టడానికి నిల్వ చేసినవాటన్నింటిని సీజ్ చేస్తామని ఆయన చెప్పారు. మేము ఎవరికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు... కేవలం కేంద్ర ఎన్నికల కమిషన్‌కు మాత్రమే మేము సమాధానం చెప్పాలి... మేము ఎవరి ప్రలోభాలకులోను కావడం లేదు...మూడు గోడౌన్‌ల్లో అను మతి లేని సామగ్రి మొత్తాన్ని సీజ్ చేస్తామని సీఈవో హామీ ఇచ్చారని వర్ల రామయ్య తెలియజేశారు.

### పాలనలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ అసమర్థత

రాష్ట్ర పాలన ఎన్నికల కమిషన్ పరిధి లోకి వెళ్లినా ఇంకా జగన్ సర్కార్ పెత్తనం చేయడం రాష్ట్ర ఎన్నికల కమిషన్ అసమర్థతను చూపిస్తోందని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ నాయకులు వర్ల రామయ్య అన్నారు. వైకాపా నాయకులు ఓటర్లకు గిఫ్టులు పంచి ప్రలోభ పెట్టేందుకు శ్రీకాళహస్తి, రేణి గుంట విమానాశ్రయానికి దగ్గరలోని రెండు గోడౌన్‌లలో పెద్దఎత్తున స్టాక్ పెట్టారన్నారు. అధికారపార్టీ పట్ల ఎన్నికల సంఘం ఉదాసీనంగా వ్యవహరిస్తోందంటూ మంగళగిరిలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు.

### అడ్డదారుల్లో అధికారంలోకి రావాలని జగన్ ప్రయత్నాలు

'జగన్‌రెడ్డి పరిపాలన అప్రజాస్వామికం. రాజ్యాంగ విరుద్ధం. చంద్రబాబునాయుడితోనే రామరాజ్యం సాధ్యమౌతుందని ప్రజలు నమ్మి రాబోయే ఎన్నికల్లో ఆయనను గెలిపించాలనుకుంటున్నారు. ఇది గమనించిన జగన్‌రెడ్డి అడ్డదారులు తొక్కైనా అధికారంలోకి రావాలని కుట్రలు చేస్తున్నాడు. అప్రజాస్వామ్య,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించేలా వ్యవహరిస్తున్నారు. వైకాపా నాయకులు ఓటర్లకు గిఫ్టులు పంచి ప్రలోభ పెట్టేందుకు శ్రీకాళహస్తి, రేణి గుంట విమానాశ్రయానికి దగ్గర్లోని రెండు గోడౌన్‌లలో పెద్ద ఎత్తున స్టాక్‌చేశారు. అందులో రిస్ట్ వాచ్‌లు, కుక్కర్లు, గొడుగులు, చీరలు, హ్యాండ్ ఫ్యాన్లు లాంటి కోట్లాది రూపాయలు విలువచేసే ఖరీదైన గిఫ్టులు ఉన్నాయి. ఈ గోడౌన్‌లలో పెద్దఎత్తున డబ్బు సైతం దాచిపెట్టారని అక్కడఅందరూ అంటున్నారు. ఈ వ్యవహారంపై తెదేపా నాయకులు సీఈసీకి, ఎస్‌ఈసీకి, ఆర్‌ఓకు, సీ విజిల్‌లో సైతం పిర్యాదుచేశారు.సీవిజిల్ పిర్యాదు నెం.822869తో పిర్యాదుచేసినా ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఎన్నికల సంఘం ఆశించిన రీతిలో పనిచేయడం లేదు.ఎన్నికల నియమావళినికాలరాస్తున్న వైసీపీ నాయకులపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోకుంటే ఎవరికి చెప్పుకోవాలన్నారు. ఎన్నికల అధికారులు ఆ గోడౌన్‌లను ఎందుకు సీజ్ చేయడం లేదు? జిల్లా ఎస్పీ,కలెక్టర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇన్ని ఫిర్యాదులు చేసినా కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సరైన రీతిలో స్పందించక పోవడం బాధాకరమన్నారు.

### తెదేపా కార్యకర్తలకు చెవిరెడ్డి బెదిరింపులు

వందలాది మంది తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు నిన్నటి నుంచి ఆగోడౌన్‌లకు కాపాలా కాస్తున్నారు.పోలీసులు చేయాల్సిన పని తెదేపా కార్యకర్తలు చేస్తుంటే తిరిగి వారినే బెదిరిస్తున్నారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మా నేతలకు ఫోన్‌చేసి తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు,నాయకులు గోడౌన్‌ను విడిచిపెట్టాలని, లేదంటే తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలుచూస్తుంటే పాలన ఇంకా జగన్‌రెడ్డి చేతుల్లోనే ఉందా? అనే అనుమానం కలుగుతోందన్నారు. ఇప్పటికైనా, ఎన్నికల అధికారులు చట్టబద్ధంగా వ్యవహరించి ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నం చేస్తున్న వైకాపా నాయకులపై వెంటనేచర్యలు తీసుకోవాలి. ఎన్నికలు ప్రజాస్వామ్య సౌధానికి పునాదులాంటివి.అటువంటి ఎన్నికలు నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా ఎన్నికలసంఘం నిర్వహించకపోతే ప్రజాస్వామ్యానికే ప్రమాదకరంగా మారుతుందని రామయ్య హెచ్చరించారు.

# రికార్డు స్థాయిలో మాట తప్పి మడమ తిప్పిన జగన్

- ఇచ్చిన 730 హామీల్లో 85 శాతం పూర్తి చేయలేదు
- శాండ్, లాండ్, వైన్, మైన్‌లను దోపిడి చేసి రూ.8,23,600 కోట్లు దోచుకున్నారు
- ఒక్కో కుటుంబంపై రూ.8లక్షల భారం మోపారు
- హామీల అమలుపై వైసీపీ నేతలు బహిరంగ చర్చకు సిద్ధమా?: టీడీపీ ఎమ్మెల్సీ జి.దీపక్‌రెడ్డి



అమరావతి, చైతన్యరథం: మాట తప్పను, మడమ తిప్పను అని చెప్పి మాట తప్పి, రికార్డు స్థాయిలో మడమ తిప్పడంలో సరిలేరు అనే విధంగా జగన్‌రెడ్డి 5 ఏళ్ల పాలన సాగిందని టీడీపీ ఎమ్మెల్సీ జి.దీపక్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల ముందు ముద్దులు పెట్టుకుంటూ తిరిగి ఇప్పుడు గుద్దులు గుద్దుతున్నారని, మ్యానిఫెస్టో బైబిల్, ఖురాన్,భగవద్గీత అని చెప్పి ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. మొత్తం 730హామీలు ఇచ్చిన జగన్‌రెడ్డి వాటిల్లో 85శాతం వరకు అమలు చేయలేదని, ఇటువంటి నేతకా మళ్లీ అధికారం ఇవ్వాలి అంటూ ప్రశ్నించారు. జగన్‌రెడ్డి ఇచ్చిన హామీలు,అమలుతీరుపై వైసీపీ నేతలు బహిరంగ చర్చకు రాగలరా అని సవాల్ విసిరారు. బుధవారం టీడీపీ జాతీయ కార్యాలయంలో దీపక్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ "అమరావతిని ఆపేసి కాంట్రాక్టర్‌ను తరిమేశారు, అంతేకాకుండా ఇసుక, గ్రావెల్‌ను దొంగతనం చేశారు. పెండింగ్ భవనాలను నిర్మించలేదు.మోదీ అమరావతికి నిధులు ఇస్తామని చెప్పినా ఎందుకు తెచ్చుకోలేదు? పోలవరం ప్రాజెక్టులో కాంట్రాక్టర్‌ను మెడపెట్టి బయటకు తరిమేశారు. వరదలు వచ్చినప్పుడు ప్రాజెక్టు కొట్టుకుపోవడానికి బాధ్యులు మీరు కాదా? కేంద్రానికి ప్రాజెక్టు పనులు అప్పగిస్తామని చెప్పి ఎందుకు కేంద్రానికి అప్పగించలేదు? పోలవరం ఆపి రాష్ట్ర భవిష్యత్‌కు నష్టం వాటిల్లేలా చేశారు.పోలవరం పూర్తి కాకపోవడంతో రూ.50వేల కోట్లు రాష్ట్రానికి నష్టం వచ్చేలా చేశారు. జలవన రుల రంగాన్ని నిర్వీర్యం చేశారు.

### రాష్ట్రంలో తుగ్లక్ పాలన

గత ప్రభుత్వ హయాంలో రూ.లక్షా 80వేల కోట్లు ఎంఓయులు చేసుకుంటే మీరు కమీషన్ల కక్కుర్తికి వారు పారిపోయేలా చేశారు.విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు రద్దు చేశారు. రద్దు చేయవద్దని దేశానికి చెడ్డ పేరు వస్తుందని కేంద్రం చెప్పినా పట్టించుకోలేదు. పాత ధరల ప్రకారం రూ.5 యూనిట్ ధరను రద్దు చేసి నేడు రూ.18కొంటున్నారు. ఇది తుగ్లక్ పాలన కాదా? ఏపీలో ఫైనాన్షియల్ టెర్రరిజం జరుగుతుందని పారిశ్రామిక వేత్తలు చెప్పడం వాస్తవం కాదా? ప్రతిపక్ష పార్టీ సానుభూతిపరులను ఊళ్లు ఖాళీ చేయించేలా బెదింపులు చేశారు. మేము అనేక ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. తెలుగుదేశం పార్టీ ఆర్థిక మూలాలు దెబ్బకొట్టాలని చూశారు. ప్రతి శుక్రవారం ఏ నాయకుడిని ఏ జైలుకు తీసుకువెళతారో తెలియదు. బ్రిటీష్ పాలనను తెచ్చిన జగన్‌కు ఓటు వేయాలా? టీడీపీ ప్రవేశపెట్టిన 120సంక్షేమ పథకాలు రద్దుచేశారు. నిరుద్యోగ భృతి, అన్న క్యాంటీన్లు తీసేశారు. ఈ పథకాలన్ని తీసేస్తానని గతంలో ఎన్నికల ముందు చెప్పి ఉంటే జగన్ గెలిచేవాళ్లా అని ప్రశ్నించారు.

### దాదాపు రూ. 8 లక్షల కోట్ల దోపీడీ

శాండ్, లాండ్,వైన్, మైన్‌లను దోచేశారు. అయిదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్‌రెడ్డి రూ. 8లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. భూకేటాయింపులు, గనుల తవ్వకాలు,సోలార్‌కు అనుమతులు.. ఇలా ప్రతి దాంట్లో ఆశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారు. లిక్కర్ కమీషన్‌లో రూ.1,05,000 కోట్లు, 2. 22(ఎ), అసైన్డ్ భూముల కుంభకోణం రూ.1,00,000 కోట్లు, ఇండోసోల్ (జగన్ బినామీ) కుంభ కోణంలో రూ.75,000కోట్లు,జి.ఐ.ఎస్ విద్యుత్ ఒప్పందాల కుంభకోణంలో రూ.50,000 కోట్లు, టీడీఆర్ బాండ్ల కుంభకోణంలో రూ.50,000కోట్లు, విశాఖ భూముల కుంభకోణంలో రూ.40,000 కోట్లు, ఇసుక దోపిడీలో రూ.60,000కోట్లు ఇలా అన్నింటిలోను దోపిడీ చేసి రూ.8,23,600 కోట్లు దోచుకున్నారు. కోర్టు కేసుల కోసం వేల కోట్లు వృధా చేశారు. రూ.11,52,000వేల కోట్లు అప్పుచేశారు.అంటే టీడీపీ కంటే 4 రెట్లు ఎక్కువ అప్పు చేశారు. ఆఖరికి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వని పరిస్థితి. ఆరోగ్య శ్రీ నిధులు ఇవ్వరు. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వకపోవడంతో కొత్త కాంట్రాక్టర్లురాని పరిస్థితి. కేంద్ర నివేదిక ప్రకారం ఏపీలో ఆత్మహత్యలు పెరిగిపోయాయి. ఆస్తులు పెంచడంలో ఇతరరాష్ట్రాల కంటే 33శాతం తక్కువ పెట్టారు. కేంద్రం నుంచి మ్యాచింగ్ గ్రాంట్లను రూ.20 వేలకోట్లు తీసుకోలేకపోయారని సీఏజీరిపోర్టులో ఉంది.

మద్య నిషేదం అని హామీనిచ్చి మద్యం మాఫియాను పెంచేశారు. నాశరకం మద్యంతో 35లక్షల మంది ఆరోగ్యం నాశనం చేసి ప్రాణాలతో చలగాటాలాడారు. 30వేల మంది ప్రాణాలు తీసేశారు. భవిష్యత్‌లో మద్యాన్ని కొనసాగించేలా అప్పులు తెచ్చుకున్నారు. ఏపీని గంజాయికి రాజధానిగా మార్చేశారు. నార్కోటిక్స్ బ్యూరో ప్రకారం ఏపీ డ్రగ్స్‌లో నెంబర్ 1 స్థానంలో ఉంది. గతంలో గుజరాత్ నుంచి బెజవాడ అడ్రస్‌తో కంటైనర్ వచ్చింది, ఇప్పుడు విశాఖలో దొరికిన డ్రగ్స్ సూత్రదారులు, పాత్రదారులు వైసీపీ నాయకులే. దేశ భవిష్యత్ ను నాశనం చేసేవారికి ఓటు వేయాలా అని దీపక్‌రెడ్డి ప్రశ్నించారు.

### ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం

జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఒక్క రూపాయి నుంచి రూ.10 దోచుకుంటున్నారు. బడ్జెట్‌లో టీడీపీ 19.15 శాతం సంక్షేమానికి ఖర్చుపెడితే వైసీపీ కేవలం 15 శాతం అంటే 3.5శాతం తక్కువగా ఖర్చు పెడుతున్నారు. దాదాపు రూ.50వేల కోట్లు టీడీపీ కంటే తక్కువే ఖర్చు చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ.1,14,664కోట్లు దారి మళ్లించారు. దేశంలోనే అత్యధిక రైతులు ఆత్మహత్యలు జరిగాయి. కరెంట్ బిల్లులు పెంచమని చెప్పి 9 సార్లు పెంచారు. ప్రజలపై రూ.64వేల కోట్ల భారంమోపారు.ఇవి కాకుండా కరెంట్ కోతలు, కొత్త మీటర్లు అంటూ బెదిరింపులు. పెట్రోల్, డీజిల్ ధరల్లో దేశంలోనే ఏపీ టాప్, ధరలు, పన్నులు,ఛార్జీలు పెంచి ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపారు.

తాజాగా ఇచ్చిన వైసీపీ అభ్యర్థుల్లో 49 ఎమ్మెల్యేలు రెడ్డి సామాజిక వర్గానికి ఇచ్చారు. ఇది సామాజిక న్యాయమా? బీసీ రిజర్వేషన్‌ను తగ్గించి రూ.16,800 పోస్టులు బీసీలు కోల్పోయేలా చేశారు. జగన్మోహన్‌రెడ్డి దేశంలోనే అందరి ముఖ్యమంత్రుల కంటే ధనవంతుడు. క్రిమినల్ కేసులు కూడా ఆయనే టాప్. ఆయన కంపెనీలో లాభాలు విపరీతంగా పెరిగిపోయాయి.కాని ప్రజలు మాత్రం రోడ్డునపడుతున్నారు.ఇటువంటి ప్రభుత్వానికి ఓటువేయాలా అని అడిగారు. ప్రజలు ముందు పెడుతున్న విషయాల మీద ఎవరైనా బహిరంగ చర్చకు ఎవరైనా సిద్ధమా అని గుట్కా, మట్కా, బెటింగ్ డాన్లు, గంట, అరగంట వైసీపీ నాయకులకు ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. తాను చెప్పిన అంశాల మీద కనీసం ఒక్క దాని మీద మాట్లాడే దమ్ము వైసీపీ నాయకులకు ఉందా అని దీపక్‌రెడ్డి ప్రశ్నించారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### కొత్త మాట! పాత పాట!!

[illegible]

# సీమకు ఏం చేశావని!?

[illegible]

-నీరుకొండ ప్రసాద్

ఐదేళ్లలో ఒక్కటంటే ఒక్క సాగునీటి ప్రాజెక్టునూ పూర్తి చేయలేకపోయింది జగన్ సర్కారు. ఐదేళ్లుగా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ఫుల్‌స్టాప్ పెట్టేశారు. హంద్రీ-నీవా, సుజల స్రవంతి, గాలేరు-నగరి, వెలిగొండ, [illegible], గుండ్రేవుల, గండికోట రిజర్వాయర్, వేదవతి ఎత్తిపోతల పథకం, [illegible] అనేక సాగునీటి ప్రాజెక్టులు గాలిలో దీపాలయ్యాయి. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేశారు. రాయలసీమలో ఐదేళ్లుగా వ్యవసాయం గాలిలో దీపమై పనులులేక ప్రజలు వలస పోయారు.

## మాటకు మాట

గుడివాడలో నేను ఐదోసారి గెలవబోతున్నా బాబు, లోకేష్ దమ్ముంటే ఆపాలి -కొడాలి నాని





[illegible]

# టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల సమస్యలు పరిష్కరిస్తాం

*- నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు*



**గురజాల (చైతన్యరథం):** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుఖాయమని, అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల సమస్యలు పరిష్కరిస్తామని గురజాల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ 9,10 పరిధిలోని బీసీల ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణ బీసీ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ, క్లస్టర్ ఇన్చార్జులు, బీసీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన "జయహో బీసీ" కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముందుగా యరపతినేని తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణా సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుగుతున్నటువంటి బీసీలపై దాడులు,హత్యలు జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెరిగాయన్నారు. గతంలో ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 24 శాతం రిజర్వేషన్ తెచ్చారని,తర్వాత చంద్రబాబు నాయుడు దాన్ని 34 శాతానికి పెంచారని, ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత 34 శాతం రిజర్వేషన్ ఉన్న బీసీలకు 24 శాతం రిజర్వేషన్ తగ్గించడం వల్ల బీసీలకు రావాల్సినటువంటి నామినేట్ పదవులు ఎంపీటీసీలుగా, జడ్పీటీసీలు గా, సర్పంచ్లుగా కోతలు విధించారని దుయ్యబట్టారు. పేరుకే 56 కార్పొరేషన్ లు పెట్టామని చెప్పుకుంటున్న ఈ జగన్ ఏ కులానికి, ఎంత కార్పొరేషన్ నిధులు మంజూరు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీసీలందరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టా సమక్షంలో గడ్డంవారిపాల్లేలో టీడీపీలోకి చేరికలు



**మైదుకూరు (చైతన్యరథం):** నియోజకవర్గ మున్సిపాలిటీ 4 వ వార్డు గడ్డంవారిపాల్లే గ్రామానికి చెందిన దండు రామకృష్ణ,దండు వెంకట లక్షుమ్మ మాజీ సర్పంచ్,వై.వెంకటేష్ తదితర వారి అనుచర వర్గం మైదుకూరు నియోజకవర్గం ఎన్డీప తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. నాకు మద్దతు తెలిపి, నా గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పడం చాలా సంతోషం. నా గెలుపు కోసం కృషి చేసే వారందరినీ నేను ఎప్పుడు మర్చిపోను అని మీకు నేను ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, పందిటి మలహొత్ర, ధనపాల జగన్, బిఎన్. శ్రీనివాసులు, తదితర నేతల తో పాటు నియోజక వర్గ నాయకులు భీమయ్య, రామచంద్ర నాయుడు, మల్లికార్జున యాదవ్, ద్వార్శల గుర్రిరెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు .

## నాయీ బ్రాహ్మణులంతా చంద్రన్నతోనే.. !

**అభివృద్ధి చెందాలంటే టీడీపీ గెలిపించుకోవాలి - కేంద్ర కార్యాలయంలో సాధికార సమితి సభ్యులతో కార్యాచరణపై చర్చ**



**మంగళగిరి (చైతన్యరథం):** నాయీ బ్రాహ్మణులు ఎదగాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని నేతలు ముక్తకంఠంతో నినదించారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నాయీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ వైద్యం శాంతారామ్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నపుడు కార్పొరేషన్ల ద్వారా వ్యక్తిగత రుణాలు, గ్రూప్ రుణాలు అందించి ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు అందించారు. ఆదరణతో పనిముట్లు అందించారు. శిక్షణ ఇచ్చి, సంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహం అందించారు. కానీ, జగన్ రెడ్డి ఐదు సంవత్సరాలుగా అన్ని పథకాలు, రుణాలు రద్దు చేసి ఎదుగుదలను దెబ్బతీసిన విధానంపై చర్చించారు. సాధికార సమితి ఆధ్వర్యంలో ప్రతి గడపనూ కలవాలి. ప్రతి ఇంటికీ వెళ్లాలి. నాయీ బ్రాహ్మణులకు గత ఐదు సంవత్సరాల్లో జరిగిన నష్టాన్ని వివరించాలి. నాయీ బ్రాహ్మణులను జగన్ రెడ్డి వాడుకుని వదిలేశాడన్నారు. గతంలో చంద్రబాబుపై కుట్ర చేసి విషం చిమ్మి సామాజిక వర్గాన్ని దూరం చేశారు. కానీ, ఎప్పుడూ నాయీ బ్రాహ్మణులు టీడీపీతోనే ఉంటారని పేర్కొన్నారు. దాడులు చేసే జగన్ రెడ్డి దుర్మార్గాలను అణగదొక్కే వరకు అందరం ఏకమై పని చేయాలన్నారు. త్వరలోనే పార్లమెంటు స్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహించనున్నట్లు శాంతారాం పేర్కొన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి సభ్యులు, పార్లమెంటు కన్వీనర్లు, నియోజకవర్గ స్థాయి నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బొల్లవరంలో వైసీపీని వీడి 100 కుటుంబాలు టీడీపీలో చేరిక

*- గౌరు చరితమ్మ సమక్షంలో పార్టీ తీర్థం*



**పాణ్యం (చైతన్యరథం):** కల్లూరు మండలం బోల్లవరం గ్రామానికి చెందిన వైసీపీ నంద్యాల జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ నాయుడు తో పాటు 100 కుటుంబాలు టీడీపీ మండల పార్టీ ఆధ్వర్యం లో పాణ్యం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరినవారు పెద్ద వలి,మధు నాయుడు, అప్పరు ఆంజనేయులు,శంకర్, చందు,వెంకటేష్,ఏళ్ల నాగారాజు, మద్దిలేటి, ప్రకాశ్,సురేంద్ర నాయుడు,తిరుమల నాయుడు చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు డి రామాంజనేయులు,మండల నాయకులు పుసులూరు ప్రభాకర్ రెడ్డి,బొల్లారం గ్రామ నాయకులు మస్తాన్ నాయుడు, యన్ విజయ్ కుమార్,జానకి రాముడు,యం మదు,డి మస్తాన్ నాయుడు,బోగేశ్వరా రెడ్డి,మదు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలోనే రాష్ట్రానికి స్వర్ణయుగం: కొండ్రు

**వైసీపీ పార్టీకి భారీ షాక్.. 415 కుటుంబాలు టీడీపీలో చేరికలు**



రాజాం చైతన్యరథం: రాజాం మండలం శ్యాంపురం టీడీపీ క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కొండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో రాజాం మండలం వీఆర్ అగ్రహారం గ్రామం వైసీపీ పార్టీకి చెందిన 50 ఎస్సీ కుటుంబాలు,వంగర మండలం మద్దువలస గ్రామం వైసీపీ పార్టీకి చెందిన 15 బీసీ కుటుంబాలు. తెదేపాలో చేరారు.అలాగే రాజాం మండలం కంచారాం గ్రామంలో పర్యటించిన కోండ్రు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు.కంచరాం వైసీపీ పార్టీకి చెందిన కంచరాం మాజీ జెడ్పీటీసీ టంకాల పాపినాయుడు. మాజీ జెడ్పీటీసీ రౌతు రామి నాయుడుతో పాటు 200 కుటుంబాలు తెదేపాలో చేరారు.వీరిని సాదరంగా ఆహ్వానించి తెదేపా పార్టీ కండువాలు వేసారు.అనంతరం కోండ్రు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి గత ఎన్నికల ప్రచారంలో మాయమాటలు చెప్పి, దొంగ ముద్దులు పెట్టి, ఆకాశాన్ని మీ చేతుల్లో పెడతాను ఒక్క ఛాన్స్ ఇవ్వండని ప్రాధేయపడి అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పి అన్ని సామాజిక వర్గాల ప్రజలను నయవంచనకు గురి చేసి అనతి కాలంలోనే అప్రతిష్టను మూటగట్టుకొని ఓటమి అంచున కొట్టుమిట్టాడుతూ స్వయంకృత అపరాధాలకు మూల్యాం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.అవకాశం దొరికినప్పుడల్లా నా ఎస్సీలు,నా బీసీలు అంటూ హృదయాంతరాళలో నుండి కాకుండా పెదవుల చివరి నుండి మాట్లాడే జగన్ మోహన్ రెడ్డి దళితుల సంరక్షణ కోసం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆయన దళిత వ్యతిరేక పెత్తందారీ మానసికతకు అద్దం పడుతుందని అన్నారు.నాసిరకం మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాల్ని నాశనం చేశారు. విద్యుత్ రేట్లు 9 సార్లు పెంచి 64 వేల కోట్లు భారం మోపాడు. స్మార్ట్ మీటర్లు, మోటార్లకు మీటర్ల కొనుగోళ్లలో 15 వేల కోట్లు దోచుకున్నారు.కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెచ్చి ఉద్యోగాల విప్లవం తెస్తానన్న హామీపై మడమ తిప్పాడు.ఇసుక రేట్లు నాలుగు రెట్లు పెంచి 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల ఉపాది దెబ్బ తీశాడు.125 వృత్తులు, వ్యాపారాల్ని నీరుగార్చాడు.ఇసుక అక్రమల వ్యాపారంలో జగన్ రూ.50 వేల కోట్లు లూటీ చేశారని సీఎం జగన్‌పై మండిపడ్డారు.

## జగన్ గ్యాంగ్‌ను తరిమికొట్టడానికి

# ప్రజలంతా ఎప్పుడో సిద్ధం : ప్రత్తిపాటి

- బీజేపీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ప్రత్తిపాటి



**చిలకలూరిపేట (చైతన్యరథం):** ఐదేళ్ల తర్వాత ఎట్టకేలకు మేమంతా సిద్ధమంటూ ప్రజల మధ్యకు వస్తోన్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని ప్రజలంతా తరిమికొట్టడానికి సిద్ధం అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. మేమంతా సిద్ధం సంగతేమో గానీ, ఐదేళ్లుగా పీడించుకుతింటోన్న జగన్, అతడి రౌడీ మూకల్ని తరిమికొట్టడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని, కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ప్రత్తిపాటి పుల్లారావు ధీమా వ్యక్తం చేశారు. చిలకలూరిపేటలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ జయరామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ప్రత్తిపాటి పుల్లారావు, జనసేన నాయకుడు తోట రాజా రమేష్, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయానికి సమష్టిగా కృషి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కూటమి విజయానికి ప్రతిఒక్క నాయకుడు, కార్యకర్త తమవంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అందరు వీలైనంతమేరకు క్షేత్రస్థాయిలో పనిచేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ సంక్షేమం, మరింత అభివృద్ధి దిశగా వైసీపీ సర్కారును గద్దె దించడమే లక్ష్యంగా 3 పార్టీల శ్రేణులు పనిచేయాలని, వైసీపీ ప్రభుత్వ అవినీతి, ప్రజా సంక్షేమ పథకాల్లో కోత తదితర విషయాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. జగన్ పాలన మొత్తంలో వైసీపీ తమ నాయకుల స్వార్థ ప్రయోజనాలు చూసుకున్నారు తప్ప నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ ట్రాక్ రికార్డ్ ఏమిటో ప్రతిఒక్కరికీ తెలుసన్నారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం కూటమి హయాంలో చిలకలూరిపేటలో 4,500 కోట్లతో అభివృద్ధి జరిగిందని... అందులో మెజార్టీ వాటా నిధులు కేంద్రం నుంచి వచ్చాయన్నారు. బైపాస్ రోడ్డు వచ్చినా, అమృత్ పథకం వచ్చినా, టిడ్కో ఇళ్లు వచ్చినా, సీసీ రోడ్లు వేసినా, ఎన్ఆర్‌జీఎస్ పనులు జరిగినా, కేంద్రీయ విద్యాలయం తీసుకొచ్చినా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తీసుకొచ్చామన్నారు. అదేబాటలో ఇప్పుడు మళ్లీ కూటమి అధికారంలోకి వస్తే నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అలాకాకుండా పొరపాటున వైకాపా అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల భూములు కబ్జాకు గురవుతాయని, ప్రజల ధనమానప్రాణాలకు ఏమాత్రం రక్షణ ఉండదని హెచ్చరించారు. వైసీపీకి ఇచ్చిన సమయం పూర్తయిందని, ప్రభుత్వం సిద్ధం అంటుంటే.. ప్రజలు మాత్రం వ్యర్థం అంటున్నారని విమర్శించారు. అనంతరం మాట్లాడిన జనసేన సమన్వయకర్త తోట రమేష్ జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి విజయమే లక్ష్యంగా ముందుకెళ్దామని పిలుపునిచ్చారు. పొత్తు ధర్మాన్ని పాటించి కూటమి అభ్యర్థులను తిరుగులేని ఆధిక్యాలతో గెలిపించాలని అందరికీ విజ్ఞప్తి చేసిన ఆయన రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

## జగన్ ప్రభుత్వంలో దగా పడ్డ గిరిజనులు

- రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం. ధారు నాయక్



**గుంటూరు (చైతన్యరథం):** టీడీపీ ప్రభుత్వంలో గిరిజనుల అభివృద్ధి కి పెద్దపీట వేస్తే జగన్ రెడ్డి ప్రభుత్వం దాడులను ప్రోత్సహించిందని రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం. ధారు నాయక్ అన్నారు. జగన్ రెడ్డి నా ఎస్సీ, నా ఎస్టీ , నా బీసీ అని నయవంచన మాటలు చెప్పి అధికార అందలం ఎక్కిన తర్వాత గిరిజన ప్రాంతాలలో కష్టాలు మొదలయ్యాయి. గతంలో టీడీపీ ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన 16 సంక్షేమ పథకాలు ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం కక్షపూరితంగా రద్దు చేయటమే కాకుండా కేంద్రం నుంచి వచ్చిన నిధులను దారిమళ్లించారు. జగన్ మోహన్ రెడ్డి అధికారం చెప్పటినప్పడి నుండి ఇప్పటి వరకు గిరిజన ప్రాంతాలలో గిరిజన కార్పొరేషన్ నుండి ఒక్కరికీ కూడా సబ్సిడీ రుణాలు మంజూరు చేయలేదు. టీడీపీ ప్రభుత్వంలో ఎస్టి కార్పొరేషన్ ద్వారా గిరిజనులకు సబ్సిడీలోన్లు, భూమి కొనుగోలు పథకం ద్వారా భూమిలేని నిరుపేద గిరిజనులకు భూ పంపిణీ చేయటం జరిగింది. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా 20 వేల మంది గిరిజన యువత శిక్షణ పొంది 4 వేల మంది వివిధ ప్రైవేట్ ఉద్యోగాలు పొందారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు సంక్షేమ పథకాలు అమలు కాక మరోవైపు స్వయం ఉపాధి అవకాశాలు లేక పొట్ట కూటి కోసం రాష్ట్రంలో గిరిజనులు వలసలబాట పట్టారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక గంజాయి, మద్యపానం వంటి చెడు వ్యసనాలకు బానిసలై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. రాష్ట్రంలో దాదాపు 15 వేల గిరిజన బ్యాక్ లాక్ పోస్టులు ఖాళీగా ఉన్నా వాటిని భర్తీ ఉసే లేదు. గిద్దలూరు నియోజకవర్గంలో గిరిజన సోదరుడు పాముల మున్నెయ్య ప్రజా గళం సభాకు భారీగా జన సమీకరణ చేశాడు అనే కక్షతో వైఎస్సార్సీపీ పార్టీ నాయకుల అండదండలతో గొడ్డలితో అతి దారుణంగా దాడి చేసి కిరాతకంగా చంపారు. ఇంతటి గిరిజన ద్రోహానికి పాల్పడిన జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి గిరిజనుల సత్తా చూపిస్తాం అని యం. ధారు నాయక్ పిలుపునిచ్చారు..

# జగన్ అరాచకానికి బలైపోతున్న బడుగులు

- ఆస్తులు లాక్కుని వేధించడమే జగన్ మార్క్ సామాజిక న్యాయమా?
- చేనేత కుటుంబ ఆత్మహత్యకు నిరసనగా వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో ర్యాలీ



**పామర్రు (చైతన్యరథం):** ఇంకెంత మంది బలహీన వర్గాల ప్రజలు బలైతే జగన్ రెడ్డి కళ్లు చల్లబడతాయని పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా ప్రశ్నించారు. వైసీపీ నేతల భూ కబ్జా, వేధింపుల కారణంగా కడప జిల్లా ఒంటిమిట్టలో చేనేత కార్మికుడు కుటుంబం సామూహికంగా ఆత్మహత్య చేసుకోవడాన్ని నిరసిస్తూ తొట్లవల్లూరు మండలం పెనమకూరులో ర్యాలీ చేపట్టారు. ఆత్మహత్య చేసుకున్నవారి చిత్రపటాలకు నివాళు లర్పించారు. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఒకవైపు బడుగు బలహీన వర్గాల ప్రాణాలు తీస్తూ.. మరోవైపు ఉద్ధరిస్తున్నానని చెప్పడానికి సిగ్గుండాలన్నారు. ఐదేళ్లుగా బడుగు బలహీన వర్గాల ప్రాణాలు తీయడం, వారి ఆస్తులు లాక్కోవడం, తప్పుడు కేసుల్లో ఇరికించడం తప్ప వారి జీవితాల్లో ఏం ఉద్ధరించారని ప్రశ్నించారు. రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు, భార్య పద్మావతి, చిన్న కుమార్తె వినయ ఆత్మహత్య జగన్ మాఫియా అరాచకానికి నిదర్శనం. సొంత జిల్లాలోని బడుగు బలహీన వర్గాల ప్రజల ఆస్తుల్ని కబ్జా చేసి, వారికి తెలియకుండా మరొకరి పేరుతో రిజిస్ట్రేషన్లు చేసి, ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగడం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి తెస్తున్న లాండ్ టైటిలింగ్ యాక్ట్ కి ఒంటిమిట్ట ఘటన చిన్న మచ్చు తునక మాత్రమే. జగన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే ఇలాంటి ఆత్మహత్యలు నిత్యకృత్యమవుతాయేమోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రోజు ఆత్మహత్యకు పాల్పడిన వారి బిడ్డను కూడా తాను పెంచుకుంటానని చెప్పడం తెలుగుదేశం పార్టీ నిబద్ధతకు నిదర్శనమని వర్ల కుమార్ రాజా అన్నారు.

## అక్రమ ఇసుక నిల్వలను సీజ్ చెయ్యాలి



- వైసీపీ ఆగడాలకు అడ్డుకట్టవేయాలి
- బండారు సత్యానందరావు

**కొత్తపేట (చైతన్యరథం):** ఆలమూరు మండలం చింతలూరు గ్రామ కొత్త కాలనీ సమీపంలో ఓ ప్రైవేటు స్థలంలో ఉన్న అక్రమ ఇసుకను నిల్వలను వెంటనే సీజ్ చేయాలని తెలుగుదేశం, జనసేన, భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానంద రావు డిమాండ్ చేశారు. సామాన్యుడు ఏదైనా నిర్మాణం చేపట్టాలంటే గుప్పెడు ఇసుక దొరకని స్థితిలో ఉందని అటువంటిది సుమారు 300 ట్రాక్టర్లకు సరిపడా ఇసుక నిల్వలను ఎలా ఉంచారనిఎందుకు నిల్వ ఉంచారని ప్రశ్నించారు. అసలు ఈ ఇసుక ఎక్కడి నుంచి వచ్చింది? ఈ ఇసుక నిల్వకు సంబంధించి ఏమైనా అనుమతులు ఉన్నాయా? సామాన్యుడికి లేని ప్రత్యేక అనుమతులు ఈ ఇసుక నిల్వ ఉంచిన వాళ్లకే ఎలా వచ్చాయి అనేది అధికారులు వెంటనే విచారించి తక్షణమే సీజ్ చేయాలని ఆయన కోరారు. ఈ అంశంపై తహసిల్దార్ అనిల్ కుమార్ తో ఆయన ఫోన్లో మాట్లాడారు.

వైకాపా నాయకులు అక్రమంగా ఇసుక నిల్వ ఉంచి వచ్చే రెండు మూడు నెలల్లో దీన్ని తరలించి సొమ్ము చేసుకుని ఆ సొమ్మును ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేయడానికి ఉపయోగించే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ అధికారులతో పాటు ఎన్నికల అధికారుల దృష్టికి ఈ అక్రమ ఇసుక నిల్వలపై ఫిర్యాదు చేస్తామని సత్యానందరావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దండంగి మమత, పెద్దింటి మంజుల, వైట్ల శేషబాబు, బుంగ శ్రీను, దండంగి రామారావు, చింతలూరు ఫణీంద్ర కుమార్, జనసేన నాయకుడు దేశభక్తుల సత్యనారాయణ, భాజపా నాయకుడు బలుసు శ్రీనివాస్ తెలుగుదేశం యువత, నాయకులు పాల్గొన్నారు.

## నంద్యాలకి జగన్ ఏం చేసాడో చెప్పాలి

- ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల (చైతన్యరథం):** నియోజకవర్గానికి సీఎం జగన్ వస్తున్న తరుణంలో నంద్యాలకు జగన్ ఏం చేశాడో చెప్పి నంద్యాలలోకి రావాలని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా నంద్యాల టీడీపీ పార్టీ కార్యాలయంలో ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో వైసీపీ 5 సంవత్సరాల పాలనలో అభివృద్ధి ఏమి లేదని .. నీరు , నిధులు , నియామకాలు కల్పించడంలో ఈ వైఎస్ఆర్పిపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు . ఒక పరిశ్రమ గాని ఒక ప్రాజెక్టు గానీ తీసుకురావడంలో విఫలమైందని నంద్యాలకు జగన్ ఏం చేశారో చెప్పి నంద్యాల్లోకి రావాలని వారు డిమాండ్ చేశారు. అభివృద్ధి అంటే తెలుగుదేశం అని ఇంకో 50 రోజుల్లో వైసీపీ పాలన అంతమవుతుందన్నారు తెలుగుదేశం వచ్చిన తర్వాత పరిశ్రమల ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని ధరలు తగ్గించి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు

## దేవినూతల గ్రామంలో ప్రచారంలో మద్దులూరి

**చీరాల (చైతన్యరథం):** నియోజకవర్గం చీరాల మండలం దేవినూతల గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రచారాన్ని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. అశేషముగా గ్రామస్తులు స్వాగతం పలికారు. పురుషులు, మహిళలు, పిల్లలు, పెద్దలు, అందరు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొని జేజేలు పలుకుచూ, పూలు జల్లుతూ స్వాగతించినారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ అభ్యర్థి వేగేసిన నరేంద్ర వర్మ, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అభ్యర్థి టి. కృష్ణ ప్రసాద్,భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకట రమణారావు, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, ఆర్.కె.నాయుడు, కారంపూడి పద్మిని, తెలుగుదేశం పార్టీ నాయకులు గుద్దంటి చంద్రమౌళి, కూరపాటి పూర్ణ,లావేటి శ్రీనివాస తేజ, గంజి పురుషోత్తం, గజవల్లి శ్రీనివాసరావు, అంగిరేకుల వెంకటేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వర్లు, కౌతరపు జనార్ధనరావు, కొండ్రు రత్నబాబు, వార్తి యానాది రావు, గొర్ల రాముడు, కొమ్మనబోయిన రజిని, అర్వపల్లి కుమార్, మేడికొండ భరణి రావు తదితరులు పాల్గొన్నారు.



## ఐదేళ్లలో రూపాయి పెట్టుబడి రాలేదు,
# ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు

- వైసీపీకి ఓటు వేస్తే సొంత కుటుంబాలకు అన్యాయం చేసినట్టే
- కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే చంద్రబాబు తొలిసంతకం మెగా డీఎస్సీపైనే
- తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



## పేరుకే కార్పొరేషన్ల ఏర్పాటు ఒక్క రూపాయి కూడా జమ చేసింది లేదు : బొండా ఉమ



- టీడీపీ ప్రభుత్వంలో రజకులకు చేసిన మేలును వివరిస్తూ కరపత్రం ఆవిష్కరణ

## హామీల అమలులో 85 శాతం ఎగ్గొట్టినందుకు
# జగన్‌రెడ్డిని ఓడించనున్న ప్రజలు: నెట్టెం

- తగిన సాక్ష్యాలున్నాయని మీడియా ముఖంగా మండిపాటు





